



# నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ సమావేశం

❑ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్




**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలు రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరుగుతుంది, భూగర్భ జల వనరులు పెరిగాయి హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగును నాబార్డు ప్రోత్సహించాలి గత పది సంవత్సరాలు సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారు ఐకెపిల ద్వారా ఆర్గానిక్ సాగును ప్రోత్సహించాలి వ్యవసాయ పంపు సెట్లు క్రమంగా సోలార్ పవర్ పంపుసెట్లుగా మార్చేందుకు దృష్టి సారించాలి గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను లీడర్ గా నిలపాలి దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (%స్త్రంసజూ%) 15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5%. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలగా ఉందని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళు_న్నాం అనేదే మెరుగైన ప్రయాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివర్ణించారు. ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందని రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. వ్యవసాయ రంగానికి రుణ సహాయం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగాన్ని విస్తరించాలని కోరారు. నాబార్డ్ సహకారంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగి రైతులు అనేక పంటలు పండించే స్థాయికి చేరుకున్నారని, నీటి కొరత ఉన్న జిల్లాలను గుర్తించి నాబార్డ్ తన సహకారాన్ని మరింత విస్తరించాలని కోరారు. నీటిని ఆదా చేసే డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా సాగు చేయడంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలిపారు. విపరీతమైన ఎండ ఉన్నప్పటికీ ఇజ్రాయిల్ దేశంలో అద్భుతమైన వ్యవసాయ వృద్ధిని సాధించారని వివరించారు. ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడకుండా ఉండడానికి మనదేశంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో మలేషియా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని తెలంగాణలోనూ ఆయిల్ ఫామ్ సాగును బలోపేతం చేయాలని కోరారు. మన రాష్ట్రం మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు వంటి విలువైన పంటలకు పేరుగాంచిన రాష్ట్రం. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహించడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైతులకు శిక్షణ ఇవ్వడం వంటి పనులు నాబార్డు చేపట్టాలని కోరారు. మహారాష్ట్ర లో ఆల్ ఫోన్స్ రకం మామిడిని సాగు చేస్తున్నారు. ఇది ఎగుమతిలో ఒక మోడల్ గా ఉన్నది. మహారాష్ట్ర తరహా భూమి, ఇతర వనరులు మన రాష్ట్రంలో ఉన్న నేపథ్యంలో ఆల్ ఫోన్స్ రకం మామిడి సాగుకు రైతులను ప్రోత్సహించాలని కోరారు. గత పది సంవత్సరాలపాటు పాలించిన వారు రాష్ట్రంలో సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారని తిరిగి ఆ రంగం వైపు వ్యవసాయ శాఖ, నాబార్డు అధికారులు దృష్టి సారించాలని కోరారు. గ్రీన్ హౌస్, పాలీ హౌస్, డ్రిప్, స్ప్రింక్లర్ ల ద్వారా పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్, మొబైల్ క్రెడిట్ వ్యవస్థలను విస్తరించాలని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో కెన్యా దేశం ఏం -పాస్ ద్వారా ఆత్మక మార్పు తెచ్చిందని ఉదహరించారు. సూక్ష్మ ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా లక్షల సంఖ్యలో ఉపాధి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి సహకారం అందించి సుస్థిరమైన అభివృద్ధి సాధనకు నాబార్డ్ ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ప్రస్తుతం ఉచిత విద్యుత్తు పథకం ద్వారా కొనసాగుతున్నాయి, వీటిని క్రమంగా సోలార్ పంపుసెట్లు గా మార్చేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. సోలార్ వైపు వెళ్లడం మూలంగా ఆర్థికంగా లాభం పొందడమే కాదు, వాతావరణ కాలుష్యాన్ని పెద్ద సంఖ్యలో తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రీన్ పవర్ ఉత్పత్తిలో జర్మనీ ప్రపంచ లీడర్ గా ఉంది.. ఈ రంగంలో దేశంలో మన రాష్ట్రం లీడర్గా ఎదిగేందుకు నాబార్డు సహకారం అందించాలన్నారు. కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగాపట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి ఇంధన శాఖ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా గిరిజన ప్రాంతాల్లో రైతులకు సాగు భూములు అందజేశాం, ఆ భూముల్లో పామాయిల్, అవకాడో, వెదురు వంటి పంటల సాగును ప్రోత్సహించండి.. ఫలితంగా అటవీ విస్తీర్ణంను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఏసీబీకి చిక్కిన ఎలక్ట్రిసిటీ ఏడీఈ

❑ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన కె.సతీష్






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 14:** లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ ఏడీఈ అవినీతి నిరోధక శాఖకు చిక్కాడు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరీ కోసం లంచం డిమాండ్ చేసి రెండో విడత మొత్తం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. పూర్తి వివరాలిలా ఉన్నాయి. టీజీఎస్పీడీసీఎల్ సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా కొట్టె సతీష్ విధులు నిర్వహిస్తున్నాడు. రెండు ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయడానికి కాంట్రాక్టర్ ఎం.శివకుమార్ రెడ్డి వద్ద లక్ష రూపాయలు డిమాండ్ చేశాడు. రూ.75 వేలకు ఒప్పందం కుదుర్చుకోగా ఈనెల 8వ తేదీన అడ్వాన్సుగా రూ.25 వేలు తీసుకున్నాడు. మిగతా రూ.50 వేలు ఇవ్వాలని ఏడీఈ డిమాండ్ చేయడంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం మధ్యాహ్నం కార్యాలయంలో రూ.50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ హైదరాబాద్ సిటీ డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం దాడి చేసి లంచం తీసుకున్న డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఏడీఈ సతీష్ ను అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరుపరచారు.

# ఆదాయ.. ఉపాధి వనరుగా పర్యాటకం

❑ సెమీ అర్బన్, రూరల్ జోన్లలో పర్యాటకానికి ప్రోత్సాహకాలు

❑ అటవీ, ఐటీ, టీజీఐఐసీ, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి

❑ పర్యాటక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్: రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు మనకు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం.. వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదన్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. పర్యాటక శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకాలు కల్పించాలని సీఎం తెలిపారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలని, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సీఎం సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని... ఆ దిశగా దృష్టిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు, జైన ఆలయాలు ఇలా ప్రతి ఒక్క పర్యాటక ప్రదేశంలో వసతులు మెరుగుపర్చడంతో పాటు సరైన ప్రచారం కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందని... ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని అధికారులకు సీఎంకు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా భువనగిరి కోట రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీ ఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకుల్లా వచ్చిపోయేలా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

**సహకార సంఘాల పదవీ కాలం పొడిగించిన సర్కార్**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మొత్తం 904 సహకార సంఘాలు కాలపరిమితితోపాటు 9 డీసీసీబీ చైర్మన్ల పదవి కాలాన్నీ మరో ఆరు నెలలు పొడిగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాలక వర్గ పదవీ కాలానికి 6 నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతోంది. కానీ ఫిబ్రవరి 15వ తేదీ సమీపానికి వచ్చినా.. ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. దీంతో సహకార సంఘాల కాలపరిమితిని మరో ఆరు నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మరోవైపు ఫిబ్రవరి 11వ తేదీన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల పదవి కాలం పొడిగించాలంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును డీసీసీబీ చైర్మన్లు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఫిబ్రవరి 15వ తేదీతో తమ పదవి కాలం ముగియనుండగా.. ఇంత వరకు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

# మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే

## ఆరోగ్యమే మహాభాగ్యం కోట్లు పోసిన కొనలేనిది సంపూర్ణ ఆరోగ్యం

## కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



**కాప్రా,ఫిబ్రవరి14,(నవభూమి న్యూస్):** మాధవ్ బాగ్ ఆయుర్వేదిక్ కేంద్రాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంత శ్రీదేవి యాదవ్ హాజరై ప్రారంభించారు. శుక్రవారం కార్పొరేటర్ మాట్లాడుతూ ఆయుష్షుని పెంచేది ఆయుర్వేదం వైద్య శాస్త్రంలో ప్రాచీనమైనది ఆయుర్వేదం. అందుకు మన ఆరోగ్యం మన చేతుల్లోనే.. అనే భావం ప్రతి ఒక్కరూ గుర్తించాలని మన ఆరోగ్యం జబ్బు పడితే కోట్లు రూపాలు పోసిన కొనలేనిది సంపూర్ణ ఆరోగ్యం. కావున మనందరం ఆరోగ్యంగా ఉండాలంటే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేదం తోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతామని తెలిపారు. అంతరం డాక్టర్స్ శిరీష, కిషన్ మాట్లాడుతూ గుండె, థైరాయిడ్ ఒబెసిటీ డయాబెటిస్ సంబంధించిన వ్యాధులను పూర్తిగా ఆయుర్వేదంతో నయం చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, వెంకట్ రెడ్డి, విక్కీ, భాస్కర్ రెడ్డి ,ఆరోగ్య నిపుణులు కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ కు ఉత్తమ జాతీయ పోలీస్ అవార్డు



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 14 :** అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాహుల్ దేవ్ కు జాతీయ పురస్కారం లభించింది. ఈ మేరకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి మె డిల్ ను అందజేశారు . విధి నిర్వహణలో రాహుల్ దవ్ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ మిడిల్‌తో గౌరవించారు. భారతదేశంలోని శాశ్వత పోలీసు సిబ్బంది మరియు ఇతర సహాయక సిబ్బందికి పతకం ఉత్కరిస్ట్ ఏ మెడల్ అవార్డెడ్ టూ పెర్మనెంట్ పోలీస్ పర్సనల్ అండ్ అదర్ సపోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా అవార్డు మెడల్ ను సైబరాబాద్ కమీషనర్ పోలీస్ అవినాష్ మహంతి చేతుల మీదుగా అందించారు . రాహుల్ దేవ్ అవార్డ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, పోలీస్ వ్యవస్థ కోసం మరెంతో కృషి చేస్తానని అన్నారు

# వేణుగోపాల్ స్వామి జాతరలో పాల్గొన్న మాజీ డిసిసి అధ్యక్షులు కె ఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు . ఈ సందర్భంగా,ప్రతాప్ మాట్లాడుతూ, శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యాం కుర్మా, కుంట వేణు ముదిరాజ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రషీద్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ కుంట పార్కులో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు
- అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షణ





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14, (నవభూమి ప్రతినిధి) :**పటేల్ కుంట పార్కులో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లో గల పటేల్ కుంట పార్క్ లో జరిగే అభివృద్ధి పనులను, వెంకటేశ్వర నగర్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర సివరేజ్ పనులను హెచ్ఎండిఏ, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్ బి అధికారులతో కలిసి కార్పొరేటర్ రోజా దేవి, రంగారావు లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పటేల్ కుంట పార్క్ లో సెప్టిక్ ట్యాంక్, క్యాంటీన్ షెడ్, వాకింగ్ ట్రాక్, పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి ఈ రామారావు, ఏ ఈ నైన శ్రీ, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, సీనియర్ సిటిజన్ సభ్యులు, స్థానిక నాయకులు పడిగేశ్వరరావు, చెన్నారావు, పర్వతాల సతీష్ కుమార్, మూకయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు చేయూత అందించేందుకు

# ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్






**కూకట్ పల్లి, ఫిబ్రవరి 14, (నవభూమి ప్రతినిధి) :** అనాథలకు చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. శుక్రవారం మోతీ నగర్ జనసేన పార్టీ నాయకుడు, డ్రైవ్ దుట్టా రాఘవమ్మ ఇంటిగ్రిటి వాల్టరీ ఇవ్వాల్యుసన్ సంస్థ చైర్మన్ దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్రీ ఆదర్శ ఫౌండేషన్ అనాథాశ్రమం వారికి నిత్యవసర వస్తువులు, సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పథం ఇటువంటి మంచి కార్యక్రమం చేసిన ఠాగూర్ కి, వారికి సహకరించిన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ఎన్. నాగేంద్రబాబు, కొల్లా శంకర్ వేముల మహేష్, పసుపులేటి ప్రసాద్, కలిగినీడి ప్రసాద్, పోలే బోయిన శ్రీనివాస్, నర్సింగ్ రావు, శ్రీలత, నాగరాజు, శేషు కుమారి, వాసవి, శీరీస, విజయ్ కుమార్, కమ్మలి నాని, అశోక్ గాంధీ, రాధాకృష్ణ, పాండు రంగరావు, పడాల ప్రసాద్, వెంకన్న, స్వామి రాజు, వీరయ్య, మల్లికార్జున, సుజాత, శిరీష, దైవా తదితరులు పాల్గొన్నారు

# సహకార బ్యాంకుల సేవలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఆదిభట్లలో డీసీసీబీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 (నవభూమి ప్రతినిధి):** సహకార బ్యాంకుల సేవలను రైతులు, వ్యాపారులు, ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. ఆదిభట్ల మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ బ్యాంకు ప్రధాన కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, టేస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇతర బ్యాంకులతో పోలిస్తే సహకార బ్యాంకుల్లో తక్కువ వడ్డీతో రుణాలు పొందవచ్చని అన్నారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. సహకార సంఘాల బ్యాంకుల బలోపేతానికి, స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, ఎఫ్ఏసీఎస్ డైరెక్టర్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి జాతరకు రావాలని ఎంపీ ఈటలకు ఆహ్వానం



కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి) బౌరంపేట్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మల్లన్న జాతర మహోత్సవానికి బీజేపీ కార్యకర్త దుండిగల్ అనిల్ వివాహానికి రావాల్సిందిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని ఆహ్వానించిన బౌరంపేట్, దుండిగల్ గ్రామస్థులు ఈ కార్యక్రమం లో బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎలసాని యాదగిరి యాదవ్,బీఆర్ఎస్ నాయకులు బీ బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి,డి ప్రభాకర్ రెడ్డి,జంగం శివకుమార్,అందె అశోక్, గౌటికే శివ కుమార్,వంశీ కృష్ణ, సిహెచ్ నరేష్ కొమ్ము కృష్ణ బాలగారి మల్లేష్,బాలకృష్ణ దుండిగల్ బీజేపీ నాయకులు ఆకుల విజయ్, అనిల్ ముదిరాజ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం ప్రతినిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి– ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ మేధావులు . వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి రేవంత్ రెడ్డి చూపిన చొరవకు ధన్యవాదాలు తెలియజేసిన మాదిగ మేధావులు. ముఖ్యమంత్రిని కలిసిన ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, ఓయూ వీసీ ప్రొఫెసర్. ఎం, కుమార్ , ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. సి. కాశీం, ప్రొఫెసర్. గడ్డం మల్లేశం, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ,తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేష్ .

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల వరం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన శ్రీమతి ఎల్ నాగలక్ష్మి మాస్టర్ ఎండి ఫజల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ఆసుపత్రిలోచికిత్సతీసుకుంటున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ .సి. చెక్కులను మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి కె. జగన్ గార్లతో కలిసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సి.ఎం.ఆర్. ఎఫ్ .సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందించి ఈ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో నిరుపేద ప్రాణాలు నిలబడ్డాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వేణు యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కమర్షియల్ షెట్టర్ల నిర్మాణాలతో ట్రాఫిక్ జామ్

- కమర్షియల్ షెట్టర్ల నిర్మాణాలతో ప్రతి రోజూ ట్రాఫిక్ జామ్
- ఐతే మాకేంటి..? మాకు కావలిసింది అందితే చాలు అనే రీతిలో వ్యవరిస్తున్న మున్సిపల్ అధికారులు
- 14వ వార్డు సంతోష్ నగర్ లో అక్రమంగా కమర్షియల్ షట్టర్ల నిర్మాణాలు



నాగారం, ఫిబ్రవరి 14,(నవభూమి న్యూస్): రోడ్డు కబ్జా చేసి కడుతున్నారు సార్ చర్యలు తీసుకోరా అంటే ఇదేమి కొత్తమీ కాదంటున్న నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి సమాధానం ఇవ్వకుండా ఒక్కింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నా మాట నిజం. వరుసకైనా పరిశీలిస్తాం అని చెప్పకుండా కొత్తేమీ కాదంటున్న కమిషనర్ సార్ వ్యవహారంతో ముందు ఇంకెన్ని వింతలు చూడాల్సి వస్తుందో అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ బిపాస్ చాలా గొప్పగా పనిచేస్తుందని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తుంటే క్షేత్రస్థాయిలో మాత్రం మున్సిపల్ కమిషనర్ అక్రమాలను ప్రోత్సహిస్తూ రూ. కోట్లలో ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని, బినామీల పేరుతో మిలీనియండ్లుగా మారుతున్నారని అంటే ఆశ్చర్యం కలగ మానదు. కొందరు మూడేళ్ల కాలం పూర్తిచేసుకుని స్థానచలనం పొందితే కొందరు మాత్రం రెండేళ్ళ మాత్రమే అయ్యిందంటూ ఎన్ని ఆరోపణలు వచ్చినా ఎం ఏ యు డి,. సి డి ఎం ఏ లో పలుకుబడి ఉపయోగించి ఫోకస్ పోస్టింగ్లను వదలడం లేదు ఈ క్రమంలోనే ప్రణాళికబద్ధంగా పట్టణీకరణ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి నూతన మున్సిపల్ చట్టం రూపొందిస్తే నాగారం మున్సిపల్ పరిధిలో టీఎస్ బి పాస్ తో పని లేదంటున్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులోని సంతోష్ నగర్ లో అనుమతులేని నిర్మాణాలపై నాగారం మున్సిపల్ ఫిర్యాదు చేసిన పరేషాన్ చేయరాదు అంటూ మున్సిపల్ కమిషనర్ సర్ది చెబుతున్నారు. కమర్షియల్ నిర్మాణాలు ప్రధాన ప్రాంతంలో చేపడుతుండడంతో టర్నింగ్ పాయింట్ పట్ల వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ వ్యవహారంపై నాగారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదంటూ స్థానిక మీడియాను ఆశ్రయించారు. ఏదేమైనా నాగారం మున్సిపల్ కమిషనర్ నా డ్యూటీ సెపరేట్ అంటుండడం ఏ విధంగా సాంకేతాలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- కోహెడలో కోల్డ్ స్టోరేజి, గోదాముల ప్రారంభం







అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 14 (నవభూమి ప్రతినిధి): సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని సమిష్టి కృషితో వాటిని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో కోహెడ ఫ్రూట్ మార్కెట్ ఆవరణలో రూ. 3.25 కోట్ల వ్యయంతో నిర్మించిన రెండు 5000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములు, 1500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల కోల్డ్ స్టోరేజీలను ఆయన డీసీసీబీ చైర్మన్, టీజీకాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులకు సహకార సంఘాలతోనే మేలు జరుగుతుందని చెప్పారు. సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ సంఘాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, ఎఫ్ఏసీఎస్ డైరెక్టర్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు

## రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉద్యాన పంటలకు ప్రోత్సాహం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి– రాష్ట్రంలో లక్షలాది సంఖ్యలో ఉన్న రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వ్యవసాయ, చేనేత, హస్త కళల శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు స్పష్టం చేశారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం,

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నుముక, వ్యవసాయ ఆధారిత రాష్ట్రం ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగానికి గత రాష్ట్ర బడ్జెట్లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేశాం, ఆ విధానాన్ని కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను కొనసాగిస్తామని ఆ మేరకు బడ్జెట్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుపై దృష్టి సారించాలని మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల అధికారులను ఆదేశించారు. సాధారణ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో వచ్చే ఆదాయం మూడు రెట్లు ఉంటుంది, ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి పెద్ద సంఖ్యలో ఉంటుందని మంత్రులు వివరించారు. పూలు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ వంటి ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జల వనరులను సంరక్షించడంతోపాటు, పంట ఉత్పత్తులు పెరిగేందుకు ఉపయోగపడే డ్రిప్పు, స్ప్రింక్లర్ల సబ్సిడీపై రైతులకు అందజేయాలని తెలిపారు. చేనేత కార్మికులకు సబ్సిడీపై నూలు, విద్యుత్ సౌకర్యం వంటి పథకాలు కొనసాగించాలని మంత్రులు అధికారులకు తెలిపారు. వారికి ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో టెక్స్ టైల్ పార్కుల అభివృద్ధికి కావలసిన చర్యలు చేపట్టాలని మంత్రులు ఇరువురు అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, చేనేత శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, ఆర్థిక శాఖ జాయింట్ డైరెక్టర్ హరిత, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఆర్ అండ్ బి రోడ్ల రిపేర్లు, మరి హ్యామ్ రోడ్ల ఎంపికపై ఎస్ఈలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** గత వర్షాకాలంలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేసేందుకు.. పార్ట్ హెూల్ ఫీలింగ్ మెకానైజ్డ్ మిషనరీ వాడి వేగంగా గుంతలు పూడ్చేలా పనులు చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి. హ్యామ్ రోడ్ల ఎంపికలో ప్రభుత్వం ఎంపిక చేసిన కన్సల్టెన్సీ తో పాటు జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకొని రోడ్లను ఎంపిక చేయండి. తీవ్రంగా దెబ్బతిని ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్న రహదాలను మాత్రమే హ్యామ్ లో ఎంపిక చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రహదారులకు ప్రాధాన్యం ఇవ్వండి . గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో రహదారులకు రిపేర్లు జరగకపోవడం వల్ల ఇప్పుడు అనేక రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# ఓల్డ్ అల్వాల్ రామాలయంలో నూతన గోపుర ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 14 :** పాత అల్వాల్ రామాలయం రాజగోపురం ప్రారంభోత్సవానికి ముమ్మరంగా పనులు వేగవంతం చేశారు 26 ఫిబ్రవరి 25 రోజు మహాశివరాత్రి చిన జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్టాత్మక శ్రీ రామాలయం ఎంతో పురాతనమైనదని నిజాం సర్కార్ సమయంలో నిర్మించిందని దానిని పునరుద్ధరించడంలో భాగంగా రాజగోపురం నిర్మించారని ప్రత్యేక పూజలతో ప్రారంభించడానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు

# ఎంపీ వద్దిరాజు మనువడు సమర్థ్ పుట్టినరోజు వేడుకలు







**హైదరాబాద్, ఫిబ్రవరి 14, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మనవడు సమర్థ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర అన్న వద్దిరాజు దేవేందర్ కుమారుడు నాగరాజు - డాక్టర్ అర్చితల కొడుకు సమర్థ్ రెండో పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో గురువారం రాత్రి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తమ ఆశీస్సులు అందజేశారు.సమర్థ్ చేత పెద్ద నాయినమ్మ వద్దిరాజు శశిరేఖ,తాతలు-నాయినమ్మలు వద్దిరాజు దేవేందర్-ఇందిర, వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు -ఉమా మహేశ్వరి,తాత-అమ్మమ్మ బర్మా చక్రపాణి-విద్యలు కేక్ కట్ చేయించి, అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ముత్తాత-అమ్మమ్మ అమ్మ ఆకుల రాజయ్య-స్వరూపారాణి, పెద్ద నాన్న వద్దిరాజు శ్రీనివాస్,మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని, పెద్దమ్మ వద్దిరాజు అనీల,మామయ్య డాక్టర్ జే.ఏన్.వెంకట్,మేనత్త-మామయ్య బోరిగం మాధవి-విజయ్ లు సమర్థ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ ఆశీస్సులు అందజేశారు.ఈ వేడుకలలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు ముద్దు వినోద్,మరికల్ పోత సుధీర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారి సమర్థ్ ను ఆశీర్వదించారు.సమర్థ్ బాబాయిలు వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, మేనమామ బర్మా బన్నీ బాబు,బావలు రిశ్వంత్, గంగుల సనవ్,గంగుల సౌరవ్,హృదిత్య,అక్క వద్దిరాజు సహస్రిక లు హ్యాపీ బర్త్ డే చెప్పారు

# శ్రీ శ్రీ శ్రీ హయత్ నగర్

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం

- మండల ఆఫీస్ ఆవరణలో
- ముఖ్యఅతిథి : డాక్టర్ ఆదిత్య పరా శ్రీ స్వామి వారి ఆధ్వర్యంలో



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** స్వస్తిశ్రీ చాంద్రమానే నా శ్రీ కోది నామ సంవత్సర మాఘ బహుళ విదియ 14 వ తారీకు శుక్రవారం నుండి 16 చతుర్థి ఆదివారం వరకు కార్యక్రమాల నిర్వహణ 15వ తారీకు శనివారం ఉదయం 9 గంటల నుండి మండవ పూజా హెూమములు యంత్ర జపములు సాయంత్రం నాలుగు గంటల నుండి హెూమములు దాన్యాధివాసము వస్త్రాది వాసము పరాధివాసము క్షీరాధివాసము హారతి మంత్రపుష్యము తీర్థ ప్రసాద వితరణ నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు: కళ్లెం శంకర్ రెడ్డి, ఉగాది పెద్ద ఎల్లప్ప, గౌరవ అధ్యక్షులు పారందా స్వామి అధ్యక్షులు ఎర్ర రవీందర్, ఉపాధ్యక్షులు, జోరల నాగభూషణం ఉపాధ్యక్షులు, దేశం ముత్యం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి, దాసరి మోని కృష్ణ, కోశాధికారి, పిట్టల జంగయ్య, ఉప కార్యదర్శి, వంజరి నరసింహ, ఉప కోశాధికారి క్యా దాస్ సతీష్ సాంస్కృతిక కార్యదర్శి, ఓరుగంటి, రవి బాబు, కార్యవర్గ సభ్యులు, వెన్న గోని శ్రీనివాస్, పారంద కృష్ణ సంస్కృతిక కార్యదర్శి, బుట్టి శివకుమార్, కార్యవర్గ సభ్యులు, పారంద సత్యనారాయణ, సంస్కృతిక కార్యదర్శి జోరల నాగరాజు ప్రచార కార్యదర్శి, బడుగు మార్కండేయ, ప్రచార కార్యదర్శి శివరాత్రి మధు సహాయ కార్యదర్శి కొమ్ము శ్రీధర్ సంస్కృత కార్యదర్శి బండారి సురేవా యాద కార్యవర్గ సభ్యులు బట్టల బాల మహేందర్, కార్యవర్గ సభ్యులు వంజరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు

- ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ పాల్గొన్నారు

# పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకి ఘన నివాళులు





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన వీర సైనికులకి బిజెపి నాయకులు ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదాదాపు ఐదేళ్ల కిందట 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లా లేత్‌పుర అవంతిపురా సమీపంలో భారత సైనికులు ప్రయాణిస్తున్న రెండు వాహనాల పై పాకిస్థాన్‌కు చెందిన జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడ్డారని. ఈ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సీఆర్పీఎఫ్కి చెందిన దాదాపు 40 మంది సైనికులు ఆ దుర్ఘటనలో బలయ్యారు అని జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఘాతుకం చోటుచేసుకుంది భారతదేశ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజు అని 2019 కి పూర్వం ఫిబ్రవరి 14 అంటే ప్రేమికుల రోజుల ని ఎక్కువమంది గుర్తుంచుకునే వారని కానీ ఈ దాడి తర్వాత భారత సైనికులు అమరులైన రోజు బ్లాక్ డే గానే ప్రతిభారతీయుడుగుర్తుపెట్టుకుంటున్నారని దీనిని భారత దేశంలోని ప్రతి యువతి యువకుడు ఈ విధంగానే జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సచిన్,వెంకటేష్ , రాజేష్, సిద్ధు,వింగ్ కమాండర్ వైఎస్ ప్రసాద్ , కిరణ్, జలపతి గౌడ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఆదివారం మరకత గణపతి దేవాలయంలో పూజలలో పాల్గొనండి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 14 :** మరకత లక్ష్మి గణపతి దేవాలయం కానాజిగూడ లో శుభ శుక్రవారం స్వామివారికి స్వర్ణ పుష్ప అభిషేకంను ఆలయం వ్యవస్థాపకులు కార్య నిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి నిర్వహించారు. ఆదివారం సంకటహర చతుర్థి ఉన్నందున పూజలో పాల్గొనే భక్తులు గోత్ర నామాలతో ముందస్తుగా నమోదు చేసుకోవాలని భక్తులను కోరారు

## అల్వాల అభివృద్ధికి నిరంతరం కృషి: కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 14 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ డివిజన్లో కాలనీలో అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ గారు చెప్పారు . శుక్రవారం అల్వాల్ డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అల్వాల్ పోచమ్మ టెంపుల్ వద్ద రోడ్డు పనులు అధికారులతో కలిసి పర్యవేక్షించారు స్థానికులతో కలిసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రోడ్లు వేయాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో లింగారెడ్డి అరుణ్ సాజిద్ భాస్కర్ స్థానికులు పాల్గొన్నారు

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గారిని పేట్ బషీరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పూరీ కాలనీ నూతనంగా ఏర్పడిన సంక్షేమ సంఘం సభ్యులు కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాలు వారధిగా నిలవాలని, కాలనీలో నెలకొన్న ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి మరియు కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆర్ జికే ప్రభాకర్, కాలనీ అధ్యక్షులు అరుణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శౌకత్ పాషా, సభ్యులు రాములు, అనిల్, అరవింద్, ప్రదీప్, సురేష్, రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాయామశాలలు ఆరోగ్య విషయంలో మార్పులు తీసుకోస్తాయి

■ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని లోని ప్రముఖ ఫిట్‌నెస్ సెంటర్ బీఫిట్ జిమ్ 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యం. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. జిమ్‌లు, వ్యాయామశాలలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి ఎంతగానో దోహదపడతాయి. బీఫిట్ జిమ్ గత 10 సంవత్సరాలుగా ప్రజలకు ఫిట్‌నెస్ సేవలు అందిస్తూ,వారిఆరోగ్యాన్నిమెరుగుపరచడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నందుకు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ వేడుక అందరికీ ఒక మంచి ప్రేరణగా నిలిచిందని. ఫిట్‌నెస్ విషయంలో ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించాలి అని ఎమ్మెల్యే గారు సూచించారు. అంతేగాక, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం అరగంటైనా వ్యాయామం చేయాలని సూచిస్తూ, ఈ జిమ్ వంటి ఫిట్‌నెస్ సెంటర్లను సమర్థంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంటా సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, బాల మల్లేష్, కాలే గణేష్, శ్రీకాంత్, 129 డివిజన్ అధ్యక్షులు ఉప్పల భాస్కర్, 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దుర్గారావు, జిమ్ యాజమాన్యం మధుసూదన్ రెడ్డి, సభ్యులు, ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్‌లు, స్థానికులు హాజరయ్యారు..

## రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి
# రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

■ ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో లక్షలాది సంఖ్యలో ఉన్న రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వ్యవసాయ, చేనేత, హస్త కళల శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు స్పష్టం చేశారు.

**రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం,**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నుముక, వ్యవసాయ ఆధారిత రాష్ట్రం ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగానికి గత రాష్ట్ర బడ్జెట్లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేశాం, ఆ విధానాన్ని కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను కొనసాగిస్తామని ఆ మేరకు బడ్జెట్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుపై దృష్టి సారించాలని మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల అధికారులను ఆదేశించారు. సాధారణ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో వచ్చే ఆదాయం మూడు రేట్లు ఉంటుంది, ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి పెద్ద సంఖ్యలో ఉంటుందని మంత్రులు వివరించారు. పూలు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ వంటి ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జల వనరులను సంరక్షించడంతోపాటు, పంట ఉత్పత్తులు పెరిగేందుకు ఉపయోగపడే డ్రిప్పు, స్ప్రిన్క్ లర్లు సబ్సిడీపై రైతులకు అందజేయాలని తెలిపారు. చేనేత కార్మికులకు సబ్సిడీపై నూలు, విద్యుత్ సౌకర్యం వంటి పథకాలు కొనసాగించాలని మంత్రులు అధికారులకు తెలిపారు. వారికి ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో టెక్స్ టైల్ పార్కుల అభివృద్ధికి కావలసిన చర్యలు చేపట్టాలని మంత్రులు ఇరువురు అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, చేనేత శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, ఆర్థిక శాఖ జాయింట్ డైరెక్టర్ హరిత, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నాగ మల్లేశ్వర స్వామి సహిత భైరవ నంది శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టకు రావాలని మాజీ డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లికి చెందిన శ్రీ హెూమ్స్ కాలనీ, శ్రీ నాగ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఈరోజు నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 15-02-2025 శనివారం నుంచి 17-02-2025 సోమవారం వరకు శ్రీ నాగ మల్లేశ్వర స్వామి సహిత శ్రీ దుర్గా పరమేశ్వరి గణపతి సుబ్రహ్మణ్యేశ్వర కలా భైరవ నంది శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టాపన స్పటిక లింగం ప్రతిష్టాపనమహెూత్సవంకు ముఖ్య అతిధిగా రావాలని ఆహ్వానించారు

## ఘనంగా ఎస్ఎల్వి బెంగళూరు బేకరీ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఎల్బీనగర్ నియోజకవర్గం గాయత్రీ నగర్ లో నూతనంగా శుక్రవారం ఎస్ ఎల్ వి బెంగళూరు బేకరీ ని ఘనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా బేకరీ నిర్వాహకులు జె,గోవింద్ మాట్లాడుతూ గాయత్రీ నగర్ జిల్లెలగూడ కర్మన్ఘాట్ పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యతతో కూడిన బేకరీ ఐటమ్స్ ను సరసమైన ధరలకే కస్టమర్లకు వినియోగించడం జరుగుతుందన్నారు .కస్టమర్ల టేస్ట్ ను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన మంచి బేకరీ ఉత్పత్తులను అందించడం జరుగుతుందన్నారు .ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి :ఎమ్మెల్యే వివేక్





**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులు ఈ రోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని పెట్ బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు, ఆహ్వాన పత్రికలు అందజేశారు.దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## ముకుంద జువెలరీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జువెలరీ వారి కొత్త షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముకుంద జువెలరీ తన నాణ్యతా ప్రమాణాలతోవినియోగదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంటా సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, బాల మల్లేష్, కాలే గణేష్, పులి మహేష్, కె. జి. విధ్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికిత సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు

## అశ్వారావుపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం

**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలో సభ్యులందరూ కలిసి తమ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ కె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్), కార్యదర్శిగా మోర్ల దుర్గారావు గౌడ్, ఉపాధ్యక్షుడుగా ఆరేపల్లి రామగౌడ్ ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ గౌడ పెద్దలు ఆరేపల్లి సాంబశివరావు, నాయుడు శ్రీను, ఆరేపల్లి సత్యనారాయణ, ఆరేపల్లి కొండయ్య, బుర్ర నాగరాజు, పి మురళి, బి అంజయ్య, బి వెంకన్న బాబు, కల్లుగీత వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెడరల్ బ్యాంక్ హైదరాబాద్/నాగోల్‌లో కొత్త శాఖ ప్రారంభం






**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి–** హైదరాబాద్, 14 ఫిబ్రవరి 2025 – ప్రఖ్యాత ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ ఫెడరల్ బ్యాంక్ తన విస్తరణ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్/నాగోల్‌లో కొత్త శాఖను ప్రారంభించింది. ప్రపంచ స్థాయి బ్యాంకింగ్ సేవలను అందించడానికి బ్యాంక్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేసింది. ఈ రోజు ఉదయం 10:30 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, ప్రముఖ అతిథులు హాజరై ఘనంగా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ కొత్త శాఖలో మరియు సేఫ్ డిపాజిట్ లాకర్స్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా వీర నారి చాకలి ఇల్లమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. సూర్య ధనంజయ్, ఎల్.బి.నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ చి.హెచ్. ప్రవీణ్ కుమార్ (ఐపీఎస్), లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, %=నాహీూ% రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సాదుల మధుసూదన్ గారు, ల్యాండ్‌మార్క్ గ్రూప్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పల్లె రవీందర్ రెడ్డి హాజరై బ్యాంకింగ్ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఫెడరల్ బ్యాంక్ బెంగళూరు జోన్ వైస్ ప్రెసిడెంట్ %ఽ% జోనల్ హెడ్ శ్రీ దిలీప్ బి అధ్యక్షత వహించారు. ఆయన బ్యాంక్ వినియోగదారులకే ప్రాధాన్యతనిచ్చే విధానాన్ని సముదాయ అభివృద్ధిలో బ్యాంకింగ్ సేవల పాత్రను వివరించారు. ఈ సందర్భంగా, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబాల తరపున ఫెడరల్ బ్యాంక్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బ్యాంకింగ్ సౌకర్యాల విస్తరణ యువతలో ఆర్థిక సాక్షరతను పెంపొందించడానికి, స్థానిక సముదాయాన్ని ఆర్థికంగా శక్తివంతం చేయడానికి ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. ఈ కొత్త విస్తరణతో, ఫెడరల్ బ్యాంక్ మరింత ఆధునికమైన, వినియోగదారులముఖ్యమైన బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడానికి తన కట్టుబాటును మరింత బలపరుస్తోంది











## 120 కాలనీలో అక్రమనిర్మాణాలు కూల్చి వేతలు

■ రెవెన్యూ అధికారుల తీరుపై భగ్గు మంటున్న ప్రతిపక్షాలు








**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 14(నవభూమి ప్రతినిధి)** డిఫోచంపల్లి పరిధిలో నేటి 120కాలనీలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది జేసిబితో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. 120కాలనీలో అధికారులు కూల్చుదంమరో ప్రక్క నిర్మాణాలు చేయడం పరిపాటై పోయింది.దుండిగల్ రెవెన్యూ కార్యాలయం క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది అక్రమమ నిర్మాణాలు చేపట్టే వారికి ముఖ్యమంత్రులు సమర్పించుకుంట, వారి ఆడిందే ఆంటీ పాటు తయారైంది.సెలవు దినాలు వస్తే,భూబకాసురులకు, మేస్త్రి లకు పండుగే భూబసురులు ఏంతో అంత డబ్బు లు ఇస్తు, రూమ్ లు నిర్మించడం లక్షల రూ పా య ల కు విక్రయించడం పారిపాటై పోయింది. రెవెన్యూ అధికారులు వస్తున్నా భయం లేకుండా వాస్తవాలు లేకపోలేదు. 58,59 జీవోలతో భూబకాసురులు ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, నిర్మాణాలు చేయడం,లక్షల రూపాయలవిక్రయిస్తు, సొమ్ముచేసుకుంటూరుఆపై బిఆర్ ఎస్ అపుడు, ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో 120కాలనీలో ఎక్కడా చూసినా నిర్మాణాలు జరుగుతుంటాయి.అవునా అంటే నిజాం చెపుకోక తప్పదు. రెవెన్యూ అధికారులు 120 కాలనీలో కట్టడి చేయకపోతే మచ్చుకైనా ప్రభుత్వ భూమి కన్పించక పోతుందని అనడంలో సందేహం లేద్ లేదు.ఏమి జరుగుతుందో చూడాల్సిందే

## 15 నుంచి 18వరకు మల్లిఖార్జున స్వామి జాతర మహోత్సవాలు, ఆదివారం మల్లిఖార్జున స్వామి కళ్యాణం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 15: (నవభూమి ప్రతినిధి)** గాజులరామారం మెట్టికానిగూడేం రాజీవ్ గాంధీనగర్ లో ఈ నేల 15నుంచి 18వరకు మల్లిఖార్జున స్వామి జాతరకు మహోత్సవాలు జరుగనున్నాయి. 15న సాయంత్రం గంగ పూజ,పుట్టపూజ,లందు పూజ రాత్రి ఒగ్గు కథ,16,ఉదయం 4గంటలకు స్వామి వారి మెల్కొపు,8గంటలకు స్వామి వారికి కట్నం పెట్టుట,11గంటలకు స్వామి వారి కళ్యాణ ం 12 గంటలకు సదరు పట్నం మధ్యాహ్నం 2గంటల కు అగ్నిగుండాలు,సంతార్పణ,3గంటలకు గొలుసు తెంపుట, సాయంత్రం బోనాలు,రాత్రి ఒగ్గు కథ,17,నల్లులు పెంచుట,18,నందికొండ పోచమ్మ ఎల్లమ్మ, మైసమ్మ సాయంత్రం బోనాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్థారని ఆలయం కమిటి తెలిపింది.

## టీఎన్జీసి నూతన కార్యవర్గం నీలోఫర్ ఆసుపత్రిలో కొత్త నూతన కార్యవర్గం

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** టీఎన్జీసి నూతన కార్యవర్గం నీలోఫర్ ఆసుపత్రిలో కొత్త నూతన కార్యవర్గం ప్రెసిడెంట్గా గోపాల్ కృష్ణ సెక్రెటరీగా జోయల్ సీనియర్ అసిస్టెంట్ మిగతా ఆఫీస్ బేరర్స్ గా జనార్ధన్ వీళ్ళందరూ శుక్రవారం నాడు పావని అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నెలపర్ సూపర్నెంట్ నీలో ఫర్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్ ను కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చారు అలాగే ప్రొఫెసర్ డాక్టర్ విజయకుమార్ నిమ్స్ డైరెక్టర్ బీరప్ప డాక్టర్ సత్యనారాయణ సూపర్డెంట్ ఆఫ్ నిమ్స్ డాక్టర్ ప్రియదర్శిని నీలోఫర్ ఆస్పత్రి పోస్ట్ గ్రాడ్యుయేషన్ డాక్టర్ జి వి ఎల్ ఎన్ చారి ఐఏపిటిసిబి ప్రెసిడెంట్ తదితరులు పాల్గొని నీలోఫర్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రవికుమార్ ఘనంగా సత్కరించారు

## కొలను కలిసిన మేడం శ్రీనివాస్ రావు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** మేడ శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వ కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం కె ఎస్ ఆర్ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు,7వ డివిజన్ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, సుబ్బి రామిరెడ్డి, రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీపురంలో రైతులకు అవగాహన కార్యక్రమం

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 14:** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మామిడి,ఆయిల్ పాము,పట్టుపురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ ఆయిల్ ఫామ్ తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి ముత్యాలు పట్టుపురుగుల పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం వైరా ఉద్యాన శాస్త్రవేత్త డా:వి చైతన్య మామిడి పూత -పిందె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యంపోషకాలు ఆవశ్యకత గురించి వివరించారు.

# తాండలో మొబైల్ ఉమెన్స్ కాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ఉచిత వైద్యశిబిరం








**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 14:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డ్ లో గ్రానుల్స్ ఇండియా లిమిటెడ్ ఎఐజి హాస్పిటల్ వారిచే ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది కోట్లరూపాయలు విలువ చేసే టెక్నాలజీ తో . మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు అవగాహనా కల్పించి సమస్యలు ఉంటే అందుకు అయ్యో ఖర్చులు భరించడం చాలా గొప్ప నిర్ణయం అని గ్రానుల్స్ ఇండియా లిమిటెడ్ వారిని కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి వారి బృందము పాల్గొని గ్రామములో తిరిగి అవగాహనా కల్పించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆరు నెలల్లో ఒకసారి ఈ పరీక్షలు చేయించుకుని శిబిరానికి వచ్చిన మహిళలకు ఉద్దేశించి అవగాహన పరిచారు. మేడ్చల్ జిల్లా పరిధిలోనీ ప్రతి వార్డు గ్రామములో గ్రానుల్స్ ఇండియా కంపెనీ తరుపున పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని అందుకు అందరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ చిగురుపాటి బ్రిందాము స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానం

■ శేరి సతీష్ రెడ్డి కలసిన గిరిజన సంఘం కూకట్పల్లి జోనల్ కమిటీ సభ్యులు






**కూకట్పల్లి, ఫిబ్రవరి 14, (నవభూమి ప్రతినిధి) :** ఈ నెల 15వ తేదిన కేపీహెచ్ బీ కాలనీ రమ్య గ్రౌండ్ లో నిర్వహించే శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డిని తెలంగాణ గిరిజన సంఘం కూకట్పల్లి జోనల్ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ ఆఫీసులో సంఘ సభ్యులు కలిసి ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి కెపిహెచ్బి బాలాజీ నగర్ లో నివాసితులు గా ఉంటున్న మన సీఎం జిల్లా వాసులుగా మీ అందరికీ మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటామని శేరి సతీష్ రెడ్డి వారికి మాట ఇచ్చారు.. కాంగ్రెస్ గవర్నమెంట్ రావడానికి ఎస్టీ సామాజిక వర్గం ఎంతో ద్రోహదం చేసిందని కొనియాడారు. మీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు

# విద్యార్థులతో 17న వేమన శతక పద్య గళార్చన

■ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పుస్తకావిష్కరణ



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 14 :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వేమన శతక పద్య గళార్చన అక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆశా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో ఆవిష్కరించారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో వేమన శతక పద్య గళార్చన ముందస్తు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బి.మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు .తెలుగు ప్రజలకు విలువైన కానుకగా శతకాన్ని రచించిన ప్రజాకవి వేమనకు,ఆ శతకాన్ని సమాజం గుర్తించేలా వెలుగులోకి తెచ్చిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ లకు నివాళి ఘటిస్తూ శతక పద్య గళార్చన విద్యార్థులచే నిర్వహింప చేస్తున్నట్లు వారు తెలిపారు. షుమారు 200 మంది విద్యార్థులు వేమన శతకాన్ని కంఠస్థం చేసి అందరూ ఒకేసారి సామూహిక పద్య పఠనం చేస్తారని వివరించారు. ఫిబ్రవరి 17 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ప్రారంభ మవుతుందని తెలిపారు. గార్లపాటి పాపాచలం,బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆషా స్వచ్ఛంద సంస్థ, లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ, సృజన సాహితీ సమాఖ్య,మండల విద్యాశాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 14:** గార్ల జీవంజిపల్లి లో జై భీం యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అందించేందుకు శుక్రవారం నిర్వహించిన రక్త దాన శిబిరానికి రక్త దాతల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష ప్రారంభించి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు రక్త దానం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన 25 మంది యువకులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల కు చెందిన ప్రముఖులు జితేంద్ర ఆగర్వాల్, వజ్రం నాగేశ్వరరావు, గిన్నారపు సీతారాములు, విజయ బ్లడ్ బ్యాంక్ వైద్యుడు కూరపాటి ప్రదీప్ కుమార్, టీం సభ్యులు, జై భీం యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# రేపు పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష

## ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య




**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 14:** పదవ తరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ఆదివారం జిల్లా సైన్స్ మ్యూజియం లో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ఈ నెల 12న ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండల స్థాయిలో ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన మొదటి ముగ్గురిని జిల్లా స్థాయికి ఎంపిక చేసామని, అలా ఎంపికైన 6 మంది విద్యార్థులు జిల్లాలలోని 214 పాఠశాలల ప్రతినిధులుగా తమ ప్రతిభ ప్రదర్శించనున్నారని పుల్లయ్య చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. సోమశేఖరశర్మ జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ను ప్రారంభిస్తారని, ఈపరీక్షకు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల నుండి ముగ్గురు చొప్పున పాల్గొంటున్నారని ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్షకు ఎంపికైన ప్రతి విద్యార్థికి పరీక్ష సామాగ్రి కిట్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ బహుకరిస్తామని పుల్లయ్య వెల్లడించారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచా అమృతాభిషేకం

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 14 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశపురం జగన్నాపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము ( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి పంచా అమృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో దేవస్థాన అర్చకులు భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు కుంకుమ గాజులు హారతి సమర్పించి అనంతరం దేవాలయములోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం పంచ హారతులు నివేదన నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజినీకుమారి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన సంత్ సేవాలాల్ మహరాజ్

■ జెఎన్‌టియుహెచ్ అధ్యాపకుడు ప్రో. రూప్ సింగ్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14, (నవభూమి ప్రతినిధి) :** బంజారాల జాతి ఔన్నత్యాన్ని, ఆహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన సంత్ సేవాలాల్ మహరాజ్ అని ప్రో. రూప్ సింగ్అన్నారు. శుక్రవారం జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ లో బంజారా విద్యార్థి సంఘం నాయకుడు లకావత్ భాను ప్రకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ ఏక్ ఘర్ భోగ్ సేవాలాల్ జయంతి వేడుక పోస్టర్ ను ఆయన పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం, బంజారా జాతిని సన్మార్గంలో నడిపేందుకు జన్మించిన బంజారాల అవతార పురుషుడు, మహనీయుడు, ఐదవ ధర్మ గురువు సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా యావత్ బంజారా ప్రజానీకం ప్రతీ బంజారా ఇంట్లో ఫిబ్రవరి 15వ తారీఖున సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించాలి అని అన్నారు. బంజారాల జాతి ఔన్నత్యాన్ని, ఆహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన మహానీయుడు అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజనులు దేవునిలా కొలిచే సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని పండుగలా జరుపుకోవాలన్నారు. బంజారాలకు దశ, దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహరాజ్ జన్మించారని తెలిపారు. సేవాలాల్ జయంతి రోజును ప్రతి బంజారా ఇంట్లో భోగ్ చేసి పండగలా జరుపుకొవాలని కోరారు. అనంతరం భాను ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ మెరా మయాడి తన మార్గ దర్శరాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవల్లో నిమగ్నమయ్యారన్నారు. సేవాలాల్ ప్రజల మూఢ విశ్వాసమైన జంతు బలిని తీవ్ర వ్యతిరేకించారు. బంజారాలు రాజుల కాలం నుండి బ్రిటీష్ కాలం వరకూ వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామగ్రిని చేరవేస్తూ సంచార జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేవారన్నారు. ఆ క్రమంలో బ్రిటీష్, ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలోనే బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకే సేవాలాల్ మహరాజ్ అవతరించారన్నారు. అలాంటి బంజర అవతార పురుషుడు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవలాల్ మహరాజ్ జయంతి ప్రతీ బంజారా ఇంట్లో సేవాలాల్ భోగ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినోద్ నాయక్, ఆకాష్ నాయక్, రాహుల్, శశి కుమార్, సురేష్, తిరుపతి, జగన్,రాకేష్, జీవన్, సైదా, గోపి, ఉదయ్, కార్తీక్ తదితరుల పాల్గొన్నారు.

# జాతరలు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం

■ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద

**కుత్బుల్లాపూర్-ఫిబ్రవరి 14: (నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ జాతర సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు, హారతులు అందించగా, ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజల క్షేమంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతరలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌహార్దతను పెంపొందించేందుకు ఎలాంటి జాతరలు, ఉత్సవవాలు దోహదపడతాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, బల్వంత్ రెడ్డి పటేల్, సామల నరసింహారెడ్డి, కూన శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, పెద్ది మల్లేష్, మురళి గౌడ్, నార్లకంటి నగేష్, వీరారెడ్డి, నరహరి, నార్లకంటి శ్యామ్, డి. శ్రీనివాస్, ఆటో బలరాం, కుంట వేణు, నార్లకంటి కుమార్, నార్లకంటి చందర్, నల్ల వేణు, నల్ల ప్రసాద్, దండు వేణు, మణికంఠ, చిన్న రాజు, స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, భక్తులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.









# అక్రమ నిర్మాణం, అనుమతులు బేఖాతర్

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** అనుమతులు బేకతారు చేస్తూ అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కెబిఆర్ కాలనీలో బహుళంతస్తుల భవనాన్ని నిర్మాణం చేపడుతున్నారు. నిర్మాణం చేపడుతున్న బహుళంతస్తుల భవనం కోసం మున్సిపాలిటీ నుండి ఎస్ o2 అనుమతి తీసుకున్నారు. తీసుకున్న అనుమతి ప్రకారం పార్కింగ్ కోసం స్థలం వదిలేసి 1,2 అంతస్తులలో నిర్మాణం చేపట్టాలి, కానీ అనుమతులను బేకతారు చేస్తూ అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారు. ఎస్ o2 నిర్మాణం అంటే వాహన నిర్మాణం కోసం స్థలం వదిలేసి పై అంతస్తుల్లో నిర్మాణం చేపట్టాలి. కానీ ఇక్కడ అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారు. దీనివల్ల రానున్న రోజుల్లో పార్కింగ్ కోసం రోడ్డును ఉపయోగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రానున్న



రోజుల్లో మున్సిపాలిటీగా ఉన్న బొల్లారం జిహెచ్ఎంసి లో కలిసినప్పుడు వాహన పార్కింగ్ ఏర్పాటు కోసం ఇబ్బంది ఏర్పాడుతుంది. కావున ఇలా అనుమతులను బేకతారు చేస్తూ నిర్మాణం చేపడుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు